

సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మధ్య డెల్టా పరిధిలోగల ముక్తేశ్వరం, అమలాపురం, పి.గన్నవరం పంట కాలువల ద్వారా కోనసీమ ఆయు కట్టుకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పి.గన్న వరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన బొబ్బర్లంక వద్ద శనివారం గోదావరి మాతకుపూజలు నిర్వహించారు. అనంతరం గోదావరి నుంచి హెడ్ స్లూయిస్ ద్వారా మధ్య డెల్టా కాలువకు నుంచి 500 క్యూసిక్కులు నీరు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎఇ పి.సత్యనారాయణ, బొబ్బర్లంక లాక్ సూపరింటెండెంట్‌బ్రహ్మాజీ, ఎన్.పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు


మధ్య డెల్టాకు నీరు విడుదల చేస్తున్న అధికారులు

కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు

▸ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

చెయ్యేరు శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఈనెల 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్టఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శనివారం కాట్రేనికోన మండలం చేయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాలు మరియు పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు ఆయన జిల్లా యంత్రాంగంతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శ కాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై అధికారులు, సిబ్బంది. పూర్తిస్థాయి అవగాహన తో ప్రక్రియ నిర్వహిం చాలన్నారు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రతి దశలో అనుసరించాల్సిన విధివి ధానాలపై ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లెక్కింపు సజావుగా సాగేందుకు కౌంటింగ్ కేంద్రాల్లో ప్రత్యే కంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపులో వేగంతో పాటు కచ్చితత్వం అత్యం త ప్రధానమన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్లు, సూక్ష్మ పరిశీలకులు ఉంటారన్నారు. ఒక్కో టేబుల్కు కేటాయించిన అధికారుల బందం పూర్తిస్థాయిలో సమన్వ యంతో పనిచేయాలన్నారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అందరూ శాంతియుతంగా వ్యవహరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రత లకు విఘాతం కలిగించేలా వ్యవ హరించరాదని సంయమనం పాటిం చాలని సూచించారు పార్లమెంటు, శాసన సభకు జరిగిన సాధారణ ఎన్నికలు -2024 నేపథ్యంలో ఈనెల 4న లెక్కింపు ప్రక్రియను స్వేచ్ఛా యుతంగా నిర్వహించేం దుకు, సంఘ విద్రోహ శక్తుల జోక్యాన్ని అరికట్టడానికి, శాంతి భద్రతలను కాపాడేందుకు అనుగుణంగా జిల్లాలో 144 సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో మద్యం, బాణసంచా మందు గుండు సామాగ్రిని విక్రయించరాదన్నారు కౌంటింగ్ ప్రాంగణానికి సమీపంలో ప్రభుత్వ విధులు నిర్వ హించే అధీకత సిబ్బంది మినహా ఇతరులెవరూ ఉండడానికి వీలు లేదన్నారు. ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన పూర్తయ్యే వరకు కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఎలాంటి విజయో త్సవ ర్యాలీలు ఊరేగిం పులు చేయడానికి, సంబరాలకుగానీ అవకాశం లేదన్నారు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్, పోస్టల్ ఓటింగ్ సెంటర్, హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్ మిటెడ్ పోస్టల్ బ్యాలెట్, సిస్టమ్ ద్వారా వచ్చిన సర్వీస్ ఓట్లు, లెక్కింపును అత్యంత పారద ర్శకంగా నిర్వహించాలన్నారు. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపులో వేగంతో పాటు కచ్చితత్వం అత్యంత ప్రధా నమన్నారు..ఒక్కో టేబుల్కు కేటా యించిన అధికారుల బృందం పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫారం-13సీ, ఫారం-13ఏ (డిక్లరేషన్), ఫారం- 13బీ స్థాయిలో తిరస్కరణ నిబంధనలు, డిక్లరేషన్లో సీరియల్ నంబరు, ఓటరు సంతకం, అటెస్టర్ సంతకం తదితరాలతో పాటు బ్యాలెట్లో మార్కింగ్, ట్యాబ్యులేషన్ తదితరాలకు సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహనతో లెక్కింపు చేపట్టాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది ప్రక్రియ పూర్తయి వరకు అప్రమత్తంగా వ్యవహరించా లన్నారు. లెక్కింపు ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రంలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని లేదంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పూర్తి చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరిం చాలన్నారు మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందని అరగంట తర్వాత ఇవిఎంల లెక్కిం పు ప్రారంభమవుతుందన్నారు అన్ని టేబుళ్ల వద్ద లెక్కింపు పూర్తయి, ఆ రౌండ్ ఫలితాలను ప్రకటించిన తరువాతే తదువరి రౌండ్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు ప్రక్రియను పర్యవేక్షించడానికి అభ్యర్థులు లేదా వారి తరపు ఏజెంట్లుగా నియామక పత్రం ఉన్నవారిని మాత్రమే అనుమ తిస్తారన్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమేరాలను ఏర్పాటు చేశామన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదన్నారు. మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు తదితర ఏవిధమైన ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరన్నారు ఏజెంట్లు పెన్ను, పెన్సిల్, 17 సి ఫారం నకలు, తెల్ల కాగితం మాత్రమే తమతోపాటు తీసుకొని వెళ్లాలన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక పార్లమెంట్ నియోజక వర్గానికి జరుగుతున్న కౌంటింగును పరిశీలించ డానికి నియమితులైన సాధారణ పరిశీలకులు లెక్కింపు కేంద్రాల్లో ఉండి ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తారన్నారు లెక్కింపు కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు, నిఘా ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సౌకర్యార్థం మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా


వేసవి వినోద కేంద్రంలో పాల్గొన్న విద్యార్థులు

జెవివి ఆధ్వర్యంలో 'వేసవి వినోద కేంద్రం'

ప్రజాశక్తి-అమలాపురం

జనవిజ్ఞానవేదిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో అమలాపురం సూర్యనగర్ శ్రీ గోపాల కష్ణ గోఖలే మున్సిపల్ ప్రాథమిక పాఠశాల్లో శనివారం బాలల వేసవి వినోద కేంద్రం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.గంగరాజు అధ్యక్షతన ప్రారంభమైంది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె వి వి సత్యనారాయణ మాట్లాడుతూ బడి పిల్లలను పరీక్షలు, మార్కులు వత్తిడి నుండి బయటకు తీసుకువచ్చి వేసవి సెలవుల్లో వినోదంతో కూడిన విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా బాలల వేసవి వినోద కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కడలి సత్యనారాయణ రైమ్స్, అభినయగేయాలు పాడి వినిపించారు. పిల్లలను అభినందించారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ప్రముఖ ఇంద్ర జాలకుడు సైంటిఫిక్ మ్యాజిక్ ప్రదర్శించారు. నిప్పులేకుండా మంట మండించడం, చిట్టు కాగితాలను రూపాయినోట్లుగా మార్చడం, సబ్బు నురగను మండించుట మొదలగు మ్యాజిక్ విషయాలు చేసి పిల్లలను అలరింపజేశారు. ఈ మ్యాజిక్ అంతా సైన్సు మీద ఆధారపడినవే, మాయలు మంత్రాలు లేవని వైజ్ఞానిక అవగాహన కల్పించారు. అనంతరం ఇంద్రజాలకుడు కమిడి పాపారావును ఆల్ పెన్షనర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సత్యనారాయణ, గోపాల కష్ణ దుశ్శాలువాతో సత్కరించగా, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం ఎన్.గంగరాజు, జెవివి జ్ఞాపికను అందించారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్.గంగరాజు మాట్లడుతూ ప్రతి రోజూ 5వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు వేసవి వినోద కేంద్రం నిర్వహిస్తార అన్నారు. ద్యార్థులు సదవకాశాన్ని వినియోగించు కోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వివిఆర్‌కె.అర్జునరావు, జెవివి అమలాపురం శాఖ ప్రధాన కార్యదర్శి బిఎస్ఆర్.ప్రసాద్, ఉపాధ్యాయులు, సూర్యానగర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉదయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రారంభం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకే ప్రారంభం అవుతుందని ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి వి.మదన్‌మోహన్‌రావు తెలిపారు. నగర పంచాయతీ కార్యాలయం సమావేశపు హాలు నందు శనివారం ఆర్ఒ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల్లోని రూమ్ నెంబర్ 2101 ఫస్ట్ ఫ్లోర్ లోని స్వామి వివేకానంద సెమినార్ హాలులో రెండు రూమ్స్ లో ఓట్ల లెక్కింపు(కౌంటింగ్) ప్రక్రియ ఉదయం 8 గంటలకే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. నిర్ణీత సమయానికి లెక్కింపు ప్రక్రియ ప్రారంభించే విధంగా ఉదయం ఏడున్నర గంటలకే ట్రంక్ బాక్స్‌లను కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టనున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఉదయం 8.30 గంటలకు పూర్తి చేయాలని, 8.30 గంటలకు ఇవిఎంల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభించా లన్నారు. ఒక రౌండ్‌కు 14 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. 19 రౌండ్లకి 266 పోలింగ్ స్టేషన్ల ఓట్ల లెక్కింపు పూర్తవగా, మిగిలిన రెండు పోలింగ్ స్టేషన్లు 20వ రౌండ్ లో పూర్తవుతుందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభానికి ముందు కౌంటింగ్ కేంద్రమైన శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన గేటు ద్వారా అధికా రులు పోటీ చేసిన అభ్యర్థులు ప్రవేశిస్తారని, కొత్త గేట్ ద్వారా ఏడు నియోజక వర్గాలకు చెందిన ఏజెంట్ లకు ప్రవేశం ఉందన్నారు. ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా వారికి మీడియా పాయింట్ ఏర్పాటు చేశామన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి శనివారం మండపేట చెందిన బొడ్డు అవినాష్ రూ.1 లక్ష ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిశోర్ కుమార్ అందజేశారు. దాతకు స్వామి వారి దర్శనం చేయించి చిత్రపటం అందజేశారు

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

ప్రజాశక్తి-ఆలమూరు

వేళాపాళాలేని కరెంటు కోతలతో ప్రజలు అల్లాడిపోతుంటే విద్యుత్ శాఖకు ఇవేమీ పట్టనట్లు నిత్యం వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొత్తపేట నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు కొత్తియ్య ఆవేదన వ్యక్తం చేశారు. చెముడులంకలో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడారు. సమయపాలన లేని కరెంట్ కోతలు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలైన ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యుత్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రాత్రివేళలో ఈ కోతలు మరీ ఎక్కువగా ఉంటున్నాయని అన్నారు. ప్రజలు ఇబ్బందులు దష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో ఉండేలా ఆ శాఖ అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈదురు గాలులు, భారీ వర్షం

జిల్లాలో శనివారం ఉదయం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురి సింది. ఈ కారణంగా పలుచోట్ల రోడ్లు జలమయమయ్యాయి . పలుచోట్ల విద్యుత్ అంతరాయం కలిగింది . పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, తాటాకిళ్లు, పెంకుటిళ్లు, చెట్లు నేలకొరిగాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

రామచంద్రపురం : భారీ వర్షానికి, ఈదురు గాలులకు పలు రోడ్లు జలమయం కాగా, పలుచోట్ల విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగాయి. దీంతో సుమారు నాలుగు గంటలు సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. మండలంలోని తోటపేటలోనూ తాళ్లపాలెం గ్రామాల్లోనూ ఈదురు గాలులు భారీ వర్షానికి విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. ద్రాక్షారామం మెయిన్ రోడ్ లో వర్షం నీరు నిలిచిపోయింది. అదేవిధంగా కె.గంగవరం మండలంలో భారీ వర్షాలకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది తెల్లవారుజామున 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. దీనిపై విద్యుత్ శాఖ డిఇ విజయానంద ను వివరణ కోరగా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రస్తుతం క్షేత్రస్థాయిలో యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారని, విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి, విద్యుత్ సరఫరా సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపడతామని ఆయన వివరించారు. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్లు స్తంభాలు పడిపోయిన వాటి నష్టం విలువ అంచనా వేస్తున్నామని వాటి వివరాలు పూర్తయిన తర్వాత తెలియజేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తి కి వివరించారు. **ఉప్పలగుప్తం:** మండలంలోగాలి వాన బీభత్సం సష్టించింది. దీంతో పలు గ్రామాల్లో కొబ్బరి చెట్లు నేలకొరిగాయి.చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి. దీంతో విద్యుత్ స్తంభాలు పడిపోయి విద్యుత్ తీగలు తెగిపడి ఉదయం నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోపవరంలో సుడిగాలికి ఒంటరి మహిళ కుసుమే మణిమ్మ ఇంటి పైకప్పు ఎగిరి పోవడంతో నిరాశ్రయురాలైంది. **కాట్రేనికోన:** మండలంలో ఈదుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల దాటికి కొబ్బరి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ప్రధాన రోడ్లు తో పాటుగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లపై కూడా విద్యుత్ స్తంభాలు, కొబ్బరి చెట్లు పడిపోవడం, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కాట్రేనికోన, నడవపల్లి కుండలేశ్వరం పల్లంకుర్రు, చెయ్యేరు ప్రాంతాలలో కొబ్బరి చెట్లు విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. మండల వ్యాప్తంగా మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తాటాకు ఇల్లు కూలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురయ్యారు. పల్లం కూరు శివారు లైన్ పేట గ్రామంలో తాటాకు ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా పెనుగాలులకు ఒక్కసారిగా ఇల్లు కూలిపోవడంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు. వారిని చుట్టుపక్కల వారు వెంటనే బయటికి తీసుకురావడంతో వారికి ప్రాణ పాయం తప్పింది. రెవెన్యూ సిబ్బంది నష్టాన్ని అంచనా వేసే పనిలో నిమగ్నం అయ్యారు. విద్యుత్ సిబ్బంది ఉదయం నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు ప్రారంభించి సాయంత్రం ఏడు గంటల సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. **ముమ్మిడివరం:** మండలంలో భారీ గాలులు వీచి వర్షం కురిసింది. మండలంలో 25.4 మి.లీ వర్షపాతం నమోదయింది. పలుచోట్ల కొబ్బరి చెట్లు నేలకొరిగాయి. పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల ధ్వంసం అయ్యాయి. వందకు పైగా కొబ్బరి చెట్లు విరిగి పడగా 20 విద్యుత్ స్తంభాలు, రెండు కిలోమీటర్ల మేర విద్యుత్ తీగ, సి హెచ్ గున్నేపల్లి, అనాతవరంల్లో రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు నష్టం వాటిల్లిం ది. విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖా అధికారులు పునరుద్ధరణ చర్యలు చేపట్టి విద్యుత్ ను పునరుద్ధరించారు.


క్రాపచింతలపూడిలో పెంకుటిల్లుపై పడిన కొబ్బరిచెట్టు


లైన్ పేట గ్రామంలో కూలిన తాటాకిల్లు


ద్రాక్షారామ మెయిన్ రోడ్డులో నిలిచిన వర్షం నీరు


గోపవరంలో దెబ్బతిన్న ఇల్లు, నిరాశ్రయులైన మణిమ్మ

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు, సహాయకులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారాలతో కూడిన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అంబాజీపేట: గోరుముద్ద మెనూ ప్రకారం వంట సుచిగా, రుచిగా, శుభ్రంగా తయారు చేయాలని జిల్లా ఎండిఎమ్ ఎడి ఎన్.సురేష్ అన్నారు. అంబాజీపేట హైస్కూల్ నందు ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకాప్రకాష్‌ల అధ్యక్షతన శనివారం మండల పరిధిలో అన్ని పాఠశాలల మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు, సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వంటలు తయారు చేసే విధానం ఐఎఫ్‌డిల ద్వారా వీడియోలు చూపించి అవగాహన కల్పించారు సూచనలు సలహాలు జాగ్రత్తగా వివరించారు. గ్యాస్ సిలిండర్ వాడే సమయంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించే విధానంపై ఫైర్ సిబ్బంది జి.శ్రీనివాస్, ఎమ్. బలరాంలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఆపీసు నుండి శ్రీమోనికా, సౌజన్య,హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ కె.నాగ శ్రీనివాస్, సిహెచ్ఒ డి.అప్పారావు, హైస్కూల్ హెచ్ఎం కె.సాయిరాం,మండల వనరుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **ఆలమూరు:** నాణ్యమైన ఆహార పదార్థాలతో విద్యార్థులకు మెనూ ప్రకారం అందజేయాలని మధ్యాహ్న భోజన పథకం జిల్లా డైరెక్టర్ ఎన్.సురేష్ ఎండిఎం సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి చెముడులంక ఎస్టీఎస్ఎన్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి పి.వి.సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలతో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన భోజనం తయారు చేసే పెట్టాలన్నారు. నూరుశాతం విద్యార్థులు ఆహారం భుజించేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. మన ఇంట్లో మాదిరి ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో అదే రీతిలో విద్యార్థులపైన కూడా శ్రద్ధ చూపాలన్నారు. అలాగే మన పిల్లల వలే భావించి వారికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా మండపేట అగ్నిమాపక సిబ్బంది బి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గ్యాస్ వాడకంలో ప్రమాదాలు జరగకుండా ఎలా నివారించాలో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపైన వివరించారు. అలాగే వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీలో వాటిని వడ్డించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎండిఎం సిబ్బంది మౌనిక, సౌజన్య, మండల ఆఫీస్ సబార్డినేట్ శివరంజని, మండల సిఆర్ఎమ్టిలు, పార్ట్ టైం ఇనస్ట్రక్టర్లు, ఎండిఎం ఆయాలు పాల్గొన్నారు.


అంబాజీపేటలో మాట్లాడుతున్న జిల్లా ఎండిఎమ్ ఎడి సురేష్



పాల్గొన్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు, సహాయకులు

ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

భారత ప్రభుత్వం ప్రతీ సంవత్సరము గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందించే అత్యున్నత పద్మ పురస్కారాలకై 2025వ సంవత్సరానికి (పద్మవిభూషణ్, పద్మభూషణ్ పద్మశ్రీ అవార్డుల కొరకు) అంతర్జాతీయ క్రీడల్లో అత్యున్నత ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన క్రీడాకారుల నుంచి దరఖాస్తులను స్వీకరించచున్నారని శనివారం వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, శాప్(విజయవాడ) తెలియజేసింది. దరఖాస్తు వివరాలను www.padmaawards.gov.in వెబ్ సైట్ నందు పొందవచ్చును. ఈ వెబ్ సైట్ నందు క్రీడాకారులు వ్యక్తిగతముగా దరఖాస్తు చేసుకొని ఆ పత్రములను వర్డ్, పీడీఎఫ్ ఫార్మెట్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మెయిల్ sportsinap@gmail.com, incentives.schemes@gmail.com మెయిల్ అడ్రసుకు 01.08.2024 లోగా పంపిన యెడల అర్హులైన క్రీడాకారుల జాబితాను కేంద్ర ప్రభుత్వమునకు సిఫారసు చేయబడునని తెలియజేశారు. అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభా పాటవాలు చూపుతున్న జిల్లా క్రీడాకారులు కేంద్ర ప్రభుత్వంచే తగిన గుర్తింపు కొరకు అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

కార్టూ'నిజం'



'దీప్తి'లో విద్యతోపాటు జాబ్ అపాయింట్‌మెంట్


ప్రజాశక్తి - మామిడికుదురు

'దీప్తి'లో విద్యనభ్యసించిన ప్రతి ఒక్కరికీ విద్యతో పాటు జాబ్ అపాయింట్‌మెంట్ ఆర్డర్ పెట్టడం లక్ష్యమని దీప్తి విద్యాసంస్థల కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ అన్నారు. సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రానిక్స్, కామర్స్, ఫార్మసీ, కెమికల్ లాబ్స్, బ్యాంకింగ్, ప్రయివేటు ఫైనాన్స్ సెక్టార్ రంగాల్లో దీప్తి విద్యార్థులు ఎక్కువ మంది ఉద్యోగాలు పొందారని ఆయన తెలిపారు

నాలుగేళ్లలో ఉద్యోగాల్లో స్థిరపడిన వారు 190 మంది

గడిచిన ఆరేళ్లలో 400 మంది వివిధ ఉద్యోగాలలో స్థిరపడగా 2020-24 వరకూ విద్యను అభ్యసించిన వారిలో సాఫ్ట్‌వేర్‌లో 75, ఎలక్ట్రానిక్‌లో 9, కామర్స్‌లో 15, ఫార్మసి లో19, కెమికల్ ల్యాబ్ లో 20, ప్రయివేటు బ్యాంకింగ్ రంగంలో 30 మంది, ఫైనాన్స్ రంగంలో16, స్టేట్ మరియు సెంట్రల్ గవర్నమెంట్ లో 8 మంది ఉద్యోగాలు పొందారని సత్యనారాయణ తెలిపారు.





ఉద్యోగాలకు ఎంపికైన వారికి అపాయింట్మెంట్ లెటర్స్ అందిస్తున్న కరస్పాండెంట్

కాల్ లెటర్స్ కోసం ఎదురుచూస్తున్న వారు 22 మంది

టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ లాంటి ప్రముఖ సంస్థలు నిర్వహించిన రాత పరీక్షలు, టెక్నికల్ రౌండ్ ఇంటర్వ్యూలు పూర్తి చేసుకుని ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన విద్యార్థులు మరో 22 మంది కాల్ లెటర్స్ కోసం ఎదురు చూస్తున్నారని సత్యనారాయణ అన్నారు.

యూనివర్సిటీ ఫలితాల్లో ఫస్ట్ గ్రేడ్

అయిదు మరియు మూడు 3 సెమిస్టర్ లు పూర్తి చేసుకుని ఫైనల్ మరియు సెకండ్ ఇయర్ విద్యార్థులు వివిధ విభాగాల్లో సంచలన ఫలితాలు సాధించారన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు 32 మంది 9 గ్రేడ్ పైబడి పాయింట్లు సాధించారన్నారు. ఎం.తేజస్వి బిఎస్‌సి(ఎంపిసి)9.9 పాయింట్లు, బిఎస్‌సి ఎంపిసి విభాగాల్లో జి.దివ్య 9.8, జివైవి.సత్య 9.8, ఎస్‌విఎల్.దుర్గ 9.8, డి.గౌతమి నవ్య 9.8 గ్రేడ్ పాయింట్లు సాధించారని సత్యనారాయణ అన్నారు.

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కోర్సు లు

భవిష్యత్తు అంతా మైక్రో టెక్నాలజీ, కంప్యూటర్స్ మొబైల్ టెక్నాలజీ మయమైంది.మైక్రో చిప్స్, మైక్రో కంప్యూటర్స్, వాటిని ఎలా రూపొందించాలి, ఎలా పని చేయించాలి అనే అంశాల్లో నైపుణ్యం పెంచుకునేందుకు బిఎస్‌సి విభాగంలో ఎలక్టానిక్స్, హెచ్‌సిఇ, హెచ్‌ఇసి, హెచ్‌ఎఇ లాంటి కోర్సులు చదవాలన్నారు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్ ఫోర్డ్, హర్వాడ్ లాంటి యూనివర్సిటీల్లో ఉండే సరికొత్త కాంబినేషన్ బిఎస్‌సి గ్రూప్‌ల విద్యార్థులకు పరిచయం చేసి విజయవంతంగా నడుపుతున్నామని సత్యనారాయణ అన్నారు.


హైదరాబాద్ లో బెస్ట్ స్కూల్ అవార్డు అందుకుంటున్న కరస్పాండెంట్



దీప్తి విద్యాసంస్థలు

సమాజం పట్ల విద్యార్థులకు అవగాహన

డిగ్రీ విద్యార్థులు కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టు పేరుతో సామాజిక సర్వే నిర్వహించి తద్వారా వారికి సమాజం పట్ల అవగాహన కల్పించామని సత్యనారాయణ అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించి మొక్కలు నాటి వాటి ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించామన్నారు.ఓటింగ్ రోజున వివిధ పోలింగ్ కేంద్రాలలో తమ విద్యార్థులు విదులు నిర్వహించి సేవలందించారన్నారు.

ఎగ్జిట్ పోల్స్ వేడి.. కౌంటింగ్‌కు రెడీ..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కౌంటింగ్ ఫియర్‌తో గడిచిన వారం రోజులుగా అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెట్టాయి. జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ చేపట్టనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎంతో ఆతృతో ఎదురు చూసిన ఎగ్జిట్ పోల్స్ వారాంతంలో వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ మరింత వేడిని పెంచాయి. ఒక్కొక్క సర్వే సంస్థ ఒక్కో విధంగా ఇవ్వడంతో అభ్యర్థులు తలలు పట్టుకున్నారు. ఎవరికి వారు తామే గెలుస్తామని, తమ పార్టీనే ప్రభుత్వం ఏర్పాటు చేయనుందంటూ గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కూటమి నేతలు గతంలో ఎన్నడూ లేని విధంగా నోట్లు కుమ్మరించి ఓట్లు కొనుగోలుకు తెరలేపిన విషయం విదితమే. అయితే ఓటర్లు ఎవరిని అనుగ్రహించారో చిక్కుముడిగా మారింది. పనిలో పనిగా పోలింగ్ పూర్తయిన మరుసటి రోజు నుంచే విశ్లేషణలు ప్రారంభించినా ఫలితం లేకపోయింది. మరో వైపు బెట్టింగ్ రాయుళ్లు మరింత విజృంభించినట్టు తెలుస్తోంది. అభ్యర్థులు, మెజారిటీ, రాష్ట్రంలో, కేంద్రంలో ఎవరు అధికారంలోకి వస్తారంటూ జోరుగా పందేలు ప్రేరేపించారు. ఈ నేపథ్యంలో ఒకటికి ఐదింతల చొప్పున పందేలు నడిచినట్లు తెలుస్తోంది. ఫలితాలు తారుమారు అయితే అభ్యర్థులు ఆతోపాటు పందెం రాయుళ్లు చతికిల పడాల్సిందే.

ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధమవటంతో ఇక లెక్కింపే తరువాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే లెక్కింపు ప్రక్రియలో భాగస్వాములయ్యే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కూడా ముగియటంతో పూర్తిగా రంగం సిద్ధమైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల రక్షణ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. కేంద్ర బలగాలు సైతం భారీగా మోహరించాయి. కౌంటింగ్ నేపథ్యంలో ఏజెంట్లు, సిబ్బందికి క్రమశిక్షణకు

గోదారి గలగలలు

సంబంధించిన అంశాలను ఇప్పటికే అధికారులు వెల్లడించాయి. ఏప్రిల్ 13న జరిగిన పోలింగ్‌లో చెదురు మదురు ఘటనలు మినహా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసే దిశగా ఉమ్మడి జిల్లాలోని ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఆరో తేదీ వరకు విజయోత్సవాలు సైతం జరపడానికి వీలు లేదని తెల్చిచెప్పటంతో అభ్యర్థులు ఖంగు తిన్నారు.

పెరిగిన ఉష్ణోగ్రతలు

రోహిణీ కార్తె నేపథ్యంలో ఉష్ణోగ్రతలు ఘణనీయంగా పెరగటంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉక్కపోత,తో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భానుడు నిప్పులు చెరగడంతో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న కార్మికులు, చిరుద్యోగులకు ఇబ్బందులు తప్పలేదు. ప్రధాన వీధులు సైతం మధ్యాహ్న సమయంలో వెల వెలబోయాయి. అయితే వారాంతంలో అక్కడక్కడా కురిసిన వర్షాలు కొంత ఊరట నిచ్చాయి. అప్రకటిత విద్యుత్ కోతలు యథావిధిగా కొనసాగాయి. అప్రకటిత విద్యుత్ కోతలు ఆక్వా రంగంపై గొడ్డలిపెట్టుగా మారాయి.

ముందస్తుకు సాగుకు రంగం సిద్ధం

ముందస్తు సాగుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో సాగు నీటి కాల్వలకు నీరు విడుదల చేసింది. ఒక వైపు నైరుతి రుతు పవనాల ముందుగా పలకరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రైతన్న సాగుకు సమాయత్తం అయ్యేందుకు సానుకూల పరిస్థితులు ఉన్నాయి. రైతులకు కావల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచి జిల్లా రైతాంగానికి అధికార యంత్రాంగం అండగా నిలబడాలని రైతు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

నేరాలు ఘోరాలు

చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణ శివారు ప్రాంతాలలో దారి దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శనివారం వివరాలను రామచంద్రపురం సిఐ పి దొరరాజు విలేకరులకు తెలియజేశారు. రామచంద్రపురం రాజుబాబు నగర్‌కు చెందిన గంపల విజయ్ శేఖర్ అలియాస్ పండు, తుమ్మలపల్లి అంబ్రోస్ అలియాస్ నాని, తాతపూడి చిన్ని, మరో వ్యక్తి కలిసి చెడు వ్యసనాలకు బానిసై డబ్బులు సులువుగా సంపాదించాలనే ఉద్దేశంతో ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా రాత్రి సమయంలో ఒంటరిగా ప్రయాణించే ప్రయాణికులను మారణాయుధాలతో బెదిరించి వారి వద్ద నుండి నగదు బంగారు వస్తువులు దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్తూరుకు చెందిన గంట్రోజు వీర కిషోర్‌ను మోటార్ సైకిల్ ఆపి అతని వద్ద నుంచి బంగారం ఉంగరం రూ.2000 నగదు అపహరించారు. అదేవిధంగా ఒక కారును ఆపి అతని వద్ద రూ.4వేలు, బంగారు ఉంగరం అపహరించారు. వారి ఫిర్యాదు మేరకు రెండు టీములుగా ఏర్పడి పోలీసులు శుక్రవారం రాత్రి రామచంద్రపురం రైల్వే స్టేషన్ సమీపంలో వీళ్లల్లో ఉన్న వీరిని అరెస్టు చేశారు. వీరి నుంచి మూడు చాకులను, రూ.3వేల నగదు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్ లో ఉన్న మరో వ్యక్తి తప్పించుకున్నాడని అతని కోసం గాలిస్తున్నామని ఈ సందర్భంగా సిఐ వివరించారు. వీరిని రామచంద్రపురం కోర్టులో హాజరు వచ్చామని, దారిదోపిడి ముఠా ను చాకచక్యంగా అరెస్టు చేసిన రామచంద్రపురం డిఎస్‌పి రామకష్ణను, ఎస్ఐ సురేష్ బాబును, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్‌పి శ్రీధర్ కుమార్ అభినందించారని సిఐ. దొర రాజు వివరించారు.

వ్యాన్ బోల్తా

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఐసు లోడుతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ నుండి అమలాపురం వైపు ఐసులోడు తీసుకు వెళుతున్న ఐషర్ వ్యాన్ శనివారం ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని కాశి వాని తూము సెంటర్లో బైపాస్ రోడ్ లో మోటార్ సైకిలిస్ట్ ను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

ఎస్ఇబి దాడుల్లో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గోపాలపురం

వెంకటాయపాలెం గ్రామంలో దాడులు నిర్వహించినట్టు ఎస్ఇబి సిఐ కెవి.స్వామి శనివారం తెలిపారు. ఈ దాడులలో 10 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని భీమోలులో కోడి పందేల శిబిరంపై శనివారం దాడులు నిర్వహించినట్టు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. రూ.3200 నగదు, ఐదు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్టు ఎస్ఐ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

గుర్తుతెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురు గ్రామం పంట కాలువలో శనివారం గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. చేపలవేటకు వెళ్ళి కాలువలో ప్రమాదవశాత్తు మరణించి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి వయస్సు 60 నుంచి 70 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు. ఆచూకి తెలిసినవారు ఈ ఫోన్ నెంబరు 9440796557 సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధి హామీ కూలీ మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ శనివారం పని ప్రదేశంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఎర్రవరం గ్రామానికి చెందిన తంగేటి జోగారావు (60) కొత్త ఎర్రవరం గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. సిబ్బంది, సహసర కూలీలు ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలోనే మృతి చెందాడు.

పలు గ్రామాల్లో అన్నదానం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరాంపురం, ములగ పూడి, శృంగవరం గ్రామాలలో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆయా గ్రామాల్లో అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాలకు యాత్రికులు భారీగా తరలివచ్చారు.

శాంతి భద్రతలకు విఘాతంపై చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని ఈ నెల 4న ఎన్నికలు లెక్కింపు దృష్ట్యా ఎవరైనా మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్. శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఆయన మండలంలోని గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్షన్ 144, పోలీసు యాక్ట్ 30 మరియు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శనివారం వచ్చే ఎగ్జిట్ పోల్స్ ఆధారంగా గ్రామాల్లో ఎవరైనా బాణసంచా కాల్చడం గానీ, మోటార్ సైకిల్స్ యొక్క సైలెన్సర్స్ తీసివేసి ఊరేగింపుగా తిరగడం గానీ, ట్రిపుల్ రైడింగ్,నెంబర్ ప్లేట్లు లేని మోటార్ సైకిల్స్ తో తిరగడం గానీ, ముఖ్యమైన కూడలల్లో గుంపులుగా ఏర్పడి ఉండటం గానీ,ఏదైనా పార్టీలకు సంబంధించిన జండాలు పట్టుకుని ఊరేగింపుగా తిరగడం గానీ చేయకూడదన్నారు. అలా ఎవరైనా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

రగ్బీ పోటీల్లో జిల్లాకు మూడో స్థానం



రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచిన బాలురు, బాలికల జట్లు

ప్రజాశక్తి - పిఠాపురం

మే 31 నుంచి జూన్ 1 తేదీ వరకు విశాఖపట్నం జిల్లా తిమ్మా పురంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ బాయ్స్, గర్ల్స్ రగ్బి పోటీల్లో ఇరు జట్లు మూడో స్థానంలో నిలిచి నట్టు తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, కోచ్ పి.లక్ష్మణరావులు ఒక ప్రకటనలో తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కోచ్, మేనేజర్లు బి.వంశీనవీన్, పవన్, జి.శివప్రసాద్‌ను డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్‌కుమార్, కె.పద్మనాభం, జిల్లా రగ్బి అసోసియేషన్ టెక్నికల్ కమిటీ ఛైర్మన్ కె.నాగలింగేశ్వరరావు అభినందించారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రజాశక్తి - కిర్లంపూడి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల పరిధిలో ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని, కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి కె. లతా కుమారి హెచ్చరించారు. శనివారం జగ్గంపేట సిఐ లక్ష్మణ్, కిర్లంపూడి ఎస్ఐ జబీర్ ఆధ్వర్యంలో క్యూ ఆర్టి టీంతో కిర్లంపూడి ప్రధాన రహదారిపై గుంపులుగా ఉన్నవారిని చెదరగొట్టి, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్నికలను ఎవరు వ్యక్తిగతంగా తీసుకోకూడదని అన్నారు. విద్యార్థులు ఎన్నికల్లో ఎటువంటి కేసుల్లో పట్టుబడిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కిర్లంపూడి అడిషనల్ ఎస్ఐ బలరామ్, ఎస్ఐ రమేష్, ఎఎస్ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిఐ శిక్షణకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫిట్టర్, ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతినెల రూ.1000 స్టైయిఫండ్, రూ.1000 మెరిట్ స్కాలర్షిప్, ఉచిత భోజనం, ఐడెంటిటీ కార్డు, యూనిఫామ్ విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. శిక్షణకు జూన్ 3 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులకు జూన్ 30న ఆఖరి తేదీ అన్నారు. మరిన్ని వివరాలకు 0884 2951001, 9491441164 నెంబర్లను లేదా కళాశాలను సంప్రదించాలన్నారు.

ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని సృష్టిద్దాం

ప్రజాశక్తి - కాకినాడ

ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని సృష్టించాలని బాల భవన్ పర్యవేక్షకులు ఎ.శారద అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని శనివారం బాల భవన్ నందు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 92 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పర్యావరణం పట్ల స్పృహ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు బాల భవన్ సిబ్బంది వివిఎస్ఆర్‌సి రామచంద్ర మూర్తి, వి హెచ్‌ఎస్ శ్రీనివాస్, ఎంవిఎస్‌ఎన్.మూర్తి పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర నిఘా

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టవంతమైన నిఘా ఏర్పాటు చేశామని కాకినాడ అర్బన్ ఆర్‌ఒ జె.వెంకటరావు తెలిపారు. శనివారం ఆయన జెఎన్‌టియుకెలో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్‌ఒ మాట్లాడుతూ కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసులతో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. మరోవైపు సిసి కెమెరా నిఘా కూడా కొనసాగుతుందన్నారు. జూన్ 4వ తేదీన జరగనున్న కౌంటింగ్‌కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

డాక్టర్ సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలి

ప్రజాశక్తి-కొత్తపేట

డాక్టర్ వులుసు వీర వెంకట సత్య సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలని కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గం టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు ఆకాంక్షించారు. గత నెల 25న అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ , భారత కళారత్న అవార్డులను చెన్నైలో సుబ్బారావుకు అందజేసిన విషయం విదితమే. ఆ మేరకు సుబ్బారావును సత్యానందరావు శనివారం దుశ్శాలువా సత్కరించి పూల బొకేతో అందజేశారు. సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. కొత్తపేట బండారు బులి సత్యం చంద్రావతి కాపు కళ్యాణమండపం నిర్వహించిన ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరు సత్యానందం, టిడిపి నాయకులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, బండారు సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన 'వాడపల్లి'

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం యాత్రికులతో కిక్కిరిసింది. స్వామివారిని సుమారు 70 వేలు పై పడే దర్శించుకున్నారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. యాత్రికులకు ప్రసాద వితరణ భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక దర్శనం, అన్న ప్రసాద విరాళం, సేవలు, లడ్డువిక్రయం, విరాళాలు, తదితర సేవలు వల్ల స్వామి వారికి రూ.30 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ డిసి తెలిపారు.

బాలబాలాజీ స్వామి ఆదాయం రూ.2.70 లక్షలు

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపలి బాల బాలాజీ స్వామి దేవస్థానానికి శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.2,17,050 మరియు నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.53,540 వెరశి మొత్తం రూ.2,70,590 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు శ్రీ స్వామి వారిని 3,849మంది దర్శించుకోగా3,061మంది అన్నప్రసాదం స్వీకరించారని తెలియజేశారు.

పుస్తక పఠనంతో నైపుణ్యం


ప్రజాశక్తి-మామిడికుదురు

పుస్తక పఠనంతో నైపుణ్యం పెంపొందుతుందని గ్రంథాలయ నిర్వాహకులు సూర్య నారాయణ అన్నారు. శనివారం వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, ఈదరాడ బిడిసి వై.కన్నబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్కులు పడిపోయినవి

నాకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గొల్లప్రోలు బ్రాంచి నందు ఎకౌంట్ కలదు. సదరు నా బ్యాంకు చెక్కు నెంబర్లు **02080806, 02080807, 02080809, 02080810, 02080811, 02080812, 02080813, 02080815, 02080816, 02080817, 02080818, 02080819, 02080820** గల చెక్కులు మరియు నెంబర్లు తెలియని మరికొన్ని చెక్కులు నేను గొల్లప్రోలులో మా ఇంటి నుండి మా షాపు వద్దకు వెళ్ళే దారిలో కవర్‌తో పాటు సదరు చెక్కులు పడిపోయినవి. చుట్టుప్రక్కల వెతికిననూ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందజేయగలరు. ఇవి ఎవరైనా తప్పుడుగా ఉపయోగించిననూ వారిపై తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

అందజేయవసిన చిరునామా:
బలిరెడ్డి సూరిబాబు, తండ్రి: చంటబ్బాయి
డోర్ నెం. 7-168, కొత్తపేట, గొల్లప్రోలు
గొల్లప్రోలు మండలం, సెల్: 9866592197



IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAPARTHI (ERSTWHILE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT ANAPARTHI, EAST GODAVARI DISTRICT)
OS.No.113 OF 2020 & IA.N0.238/2020 IN OS.NO.113 OF 2020 &
IA.No.295/2022 IN OS.NO.113 OF 2020 & IA.No.623/2023 IN OS.NO.113 OF 2020

BETWEEN
Midthipati Rama Rao (Died) and 3 Others ..Petiotioners 1-4/Plaintiffs 1-4 And
Siripurapu Sinivasa Rao @ Siripurapu Srinu and 26 Others ..Respondents 1-27/Defendants 1-27
To
6.Kattari Srinu, S/o Pedda Abbulu, Hindu, Male, Aged about 55 years, Cultivation, Resident of Village, Vedurupaka-533345, Rayavaram Mandal, East Godavari District, Anaparthi, AJCJC.
8.Tadi Satyanarayana Reddy, S/o Krishna, Hindu, Male, Aged: Major, Cultivation, Resident of Vedurupaka-533345, Rayavaram Mandal, East Godavari District, Anaparthi, AJCJC
13.Kovvuri Venkata Reddy @ Chandram, S/o Not Known to the plaintiffs, Hindu, Male, Aged about 59 years, Cultivation, Resident of Vedurupaka-533345, Rayavaram Mandal, East Godavari District, Anaparthi, AJCJC
14.Sathi Gowramma, W/o Satti Satyanarayana Reddy, Hindu, Male, Aged about 69 years, Housewife/Cultivation. Resident of Vedurupaka-533345, Rayavaram Mandal, East Godavari District, Anaparthi, AJCJC
16.Vundavalli Sattibabu, S/o Venkatrao, Hindu, Male, Aged about 62 years, Rtd., Employee/Cultivation, Resident of Nadurubada-533255, Rayavaram Mandal, East Godavari District, Anaparthi, AJCJC
17. Bandaru Satyaveni, D/o Bandaru Ramudu, Hindu, Female, aged: Major, Not Known, Resident of Village Nadurubada-533255, Rayavaram Mandal, East Godavari District, Anaparthi, AJCJC
AND
IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAPARTHI (ERSTWHILE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT ANAPARTHI, EAST GODAVARI DISTRICT)
IA.No.293/2022 IN OS.No.113 OF 2020 & IA.No.294/2022 IN OS.No.113 OF 2020

BETWEEN
Midthipati Rama Rao (Died) and 3 Others ..Petiotioners 1-4/Plaintiffs 1-4 And
Siripurapu Sinivasa Rao @ Siripurapu Srinu and 26 Others ..Respondents 1-27/Defendants 1-27
28.Muthareddy Pedda Babu & 2 Others
Proposed Respondents 28-30/ProposedDefendants 28-30
To
28.Muthareddy Peddababu, S/o Late Muthareddy Srirama Chowdary, Hindu, Male, aged about 45 years, Cultivation, Resident of Village Vedurupaka-533345, Rayavaram mandal, East Godavari District, Anaparthi, AJCJC,
29.Muthareddy Srinivasa Chowdary, S/o Late Muthareddy Srirama Chowdary, Hindu, Male, aged about 42 years, Cultivation, Resident of Village Vedurupaka-533345, Rayavaram mandal, East Godavari District, Anaparthi, AJCJC.
30.Kodanda Rao @ Kodandam, S/o not known to the petitioner, Hindu, Male, aged: Major, Cultivation, Resident of Village Konkuduru-533345, Biccavole Mandal, East Godavari District, Anaparthi, AJCJC

Please take notice that the above named petitioners/plaintiffs filed the above suit in OS No.113 of 2020 against all of you on the file of the court of the civil judge(junior division) at anaparthi (erstwhile hon'ble court of the junior civil judge at anaprathi, east godavari district seeking decree in favour of plaiantiffs granting permanent injection restrainting the all the defendants their men hencmen agents form ever interfering with the possession and enjoyment of the pliant schedule property of pliantiffs (b) to direct the all the denfts to pay damages of Rs.2,15,500/- (Rupees two lakhs fifteen thousand five hundred only) to the plaintiffs for loss caused by the defendants in respect of loss of agriculral porcude (c) to direct the all the defendants to pay compensation of Rs.5,00,000/- (rupees five lakhs only) to the plaintiffs (d) costs of the suit and (e) to grant other releifs as prayed for.

Wherein also filed IA No.238 of 2020 in OS No.113 of 2020 under order XXXIX Rule 1&2 of cpc along with suit in OS No.113/2020 seeking injuction not to interefere with the peaceful possession and enjoyment of the petition schedule property;

Whereas also filed IA No.295 of 2022 in OS No.113 of 2020 under order XXII R3 r/w section 151 of cpc seeking impledment of legal representatative of the 1st plaintiff in the suit & consequencial amendements in the suit and interlocurtory applications;

Whereas also filed IA No.293 of 2022 in OS No.113 of 2020 under order XXII R4(1) (2) of cpc & order 1 rule 10 of cpc r/w section 151 of cpc seeking impledment of legal representatative of the 11th defendant in the suit& consequencial amendements in the suit and interlocurtory applications

Whereas also filed IA No.294 of 2022 in OS No.113 of 2020 under order VI R17 of cpc r/w section 151 of cpc seeking amedments in plaint and interlocutroy application on impledment of legal representatative of the 11th defendant in the suit and interlocurtory applications: and

Whereas also filed IA No.623 of 2023 in OS No.113 of 2020 under order VII R14 of cpc r/w section 151 of cpc seeking to recevie additional material documents in plaint and interlocutroy application on post developmetns after filling the above suit;

The notices sent to you all by regd post with acknowledgement due was returned un-served when it was sent by the hon'ble court in OS No.113/2020 including all the interlocutary applications. As they are necessary party to the suit interlocutary application as respondents 6,8,13,14,16 nd 17 / defendants 6,8,13,14,15 and 17 in the tinterest of justice. Thus, the hon'ble civil judge (junior division) at Anaparthi court was pleased to permit the petitioners/plaintiffs in OS No.113/2020 (seeking permenant injuction, damages and compensation) including all the applications to serve notice upon you all as shown as detailed above by way of this paper publication and the above matter stands posted on **16-07-2024** for your appearance through advocate or personally without fail in any circumstances. else decide in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT DATED 09-05-2024)
Sd/-xxx (RAMA MURTY P V S A) ADVOCATE, Counsel for the Petiotioners/Plaintiffs
Undavalli Village & Post-522501, Tadepalli Mandal, Guntur District, AP. Cell: 9866687877.

యానాం వార్తలు

యానాంలో కుండపోత వర్షం

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రాంతంలో శనివారం తెల్లవారుజాము నుంచి ఈదురు గాలులు, ఉరుములతో కూడిన కుండపోత వర్షం కురిసింది. గత మూడు రోజులుగా ఎండ తీవ్రత ఉక్కపోతలతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గంటన్నరపాటు ఈదురు గాలులు పెద్ద పెద్ద ఉరుములతో కుండపోత వర్షం కురవడంతో పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులకు స్థానిక ఫెర్రీ రోడ్లో చిన్నారుల ఎగ్జిబిషన్ షెడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

రెండో రోజు వేసవి వినోద కేంద్రం

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టు గురు మదర్ థెరిసా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జన విజ్ఞాన వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం బాల వేసవి వినోద కేంద్రం రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా యానాం కమిటీ గౌరవ అధ్యక్షులు దాట్ల దేవదానంరాజు బాలలకు మాతృభాష తెలుగు ప్రాముఖ్యత గురించి వివరించారు. తెలుగు చదవడం, రాయడంలో మెళకువలను బోధించారు. అనంతరం మెట్టకూరు ప్రభుత్వ ఆశా వర్కర్లు బడి పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యంగా, అందంగా ఉండడంలో మెళకువలు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా నాయకుడు దుర్గాప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు ఇళ్ళ శ్రీనివాసు, పాల్గొన్నారు.



డిఇని సత్కరిస్తున్న ఎఐ

డిఇ రాంబాబు సేవలు ఆదర్శం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానంలో డిప్యూటీ ఇంజనీర్ బిఎస్ రాంబాబు చేసిన సేవలు ఆదర్శనీయమని ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.రామచంద్ర మోహన్ అన్నారు. శనివారం రాంబాబు పదవీ విరమణ సందర్భంగా కొండపైన ఆయనకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. అనంతరం డిఇ రాంబాబు దంపతులను ఘనంగా సత్కరించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో
ఎగ్జిక్యూషన్ పిటిషన్ : ఇ.పి.నెం. 15/2021
ఇన్
ఒరిజినల్ సూట్ : ఓ.ఎస్.నెం. 72/1983
ఎస్. ఎస్. డెవలపర్స్, విశాఖపట్నం, మేనేజింగ్ పార్టనర్, శ్రీమతి సాగి ఉషాకుమారి ... డిక్రీ హోల్డర్
మరియు
సాగి సుబ్బరాజు మరియు ఇతరులు .....జడ్జిమెంట్ డెటార్స్
(1) తవ్వల రవీంద్ర నారాయణ కుమార్
(2) తవ్వల పద్మ
1 అండ్ 2 వారల చిరునామా : విల్లా నెం. 215, ఇందూ ఫార్చున్ ఫీల్డ్స్, ఫేజ్-13, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, హైదరాబాద్, తెలంగాణా స్టేట్.
... జడ్జిమెంట్ డెటార్స్ నెం. 2 మరియు 6
(3) శ్రీమతి సుంకర కమల @ దొరసాని
(4) శ్రీమతి ఆకునూరి సాగర వేణుగోపాల కుమారి
... జడ్జిమెంట్ డెటార్స్ నెం. 7 మరియు 8
3 మరియు 4 వారల చిరునామా : వడపాలెం గ్రామం, కొత్తపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై ఎగ్జిక్యూషన్ పిటిషన్ డిక్రీ హోల్డర్ తరపున, భీమవరంలోనున్న ఆర్.ఎస్.నెం. 347 మరియు 347/3 కల్గిన య. 2.12 సెంట్ల శేరి మెరక భూమికి సంబంధించి, ఓ.ఎస్.నెం. 72/1983లో పాస్ కాబడిన డిక్రీననుసరించి శ్రీ కోర్టువారి ద్వారా రిజిష్టర్డ్ దస్తావేజు పొందుటకు దాఖలు చేయడమైనది. కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం పై 1 టు 4, అనగా జడ్జిమెంట్ డెటార్స్ నెం. 2, 6, 7 మరియు 8 వారలకు నోటీసులు పంపియున్న పుటికిన్నీ, సదరు నోటీసులు వారికి అందియుండ నందున, సి.పి.సి. ఆర్డర్. 5, రూల్. 20 ప్రకారం పై కోర్టువారి ఉత్తర్వు ననుసరించి ఈ ప్రకటన చేయడమైనది.

పై కేసు వాయిదా 3.7.2024వ తేదీ అయివున్నది. సదరు తేదీన పైనుదహరించిన జడ్జిమెంట్ డెటార్స్ నెం.2, 6, 7 మరియు 8 కోర్టువారి ఎదుట ఉ॥ 10.30 గం॥లకు, స్వయముగాగాని లేక న్యాయవాది ద్వారాగాని హాజరై, వారికి ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకొనగలరు. అట్లు హాజరు కానిచో, శ్రీ కోర్టువారు జడ్జిమెంట్ డెటార్స్ నెం.2, 6, 7 మరియు 8 పరోక్షమున పై కేసును తీర్మానించెదరని తెలియపర్చడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
విజయవాడ
తేది : 1.6.2024 **జి.వి.ఆర్. చౌదరి**
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో
ఎగ్జిక్యూషన్ పిటిషన్ : ఇ.పి.నెం. 14/2021
ఇన్
ఒరిజినల్ సూట్: ఓ.ఎస్.నెం.72/1983
ఈశ్వరి ట్రేడర్స్, విశాఖపట్నం, మేనేజింగ్ పార్టనర్, శ్రీమతి సి.హెచ్. భారతి .... డిక్రీ హోల్డర్
మరియు
సాగి సుబ్బరాజు మరియు ఇతరులు .....జడ్జిమెంట్ డెటార్స్
(1) తవ్వల రవీంద్ర నారాయణ కుమార్
(2) తవ్వల హిమవంత్ గిరి కాలేషా కుమారి
(3) తవ్వల పార్వతి సుబ్బరామ కుమారి
(4) ఇంజేటి జనక్ గోపీనాధ్
(5) తవ్వల పద్మ
1 టు 5 వారల చిరునామా : విల్లా నెం. 215, ఇందూ ఫార్చున్ ఫీల్డ్స్, ఫేజ్ -13, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, హైదరాబాద్, తెలంగాణా స్టేట్.
(6) శ్రీమతి సుంకర కమల @ దొరసాని
(7) శ్రీమతి ఆకునూరి సాగర వేణుగోపాల కుమారి
(8) సుంకర సత్య సుబ్బరాజు కుమారి @ కనకలక్ష్మీ
... జడ్జిమెంట్ డెటార్స్ 2 టు 9
6 టు 8 వారల చిరునామా : వడపాలెం గ్రామం, కొత్తపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై ఎగ్జిక్యూషన్ పిటిషన్ మా క్లయింట్ / డిక్రీ హోల్డర్ తరపున, భీమవరంలోనున్న ఆర్.ఎస్.నెం. 347/1 కల్గిన య. 0.53 సెంట్ల శేరి మెరక భూమికి సంబంధించి మరియు ఓ.ఎస్.నెం.72/1983లో పాస్ కాబడిన డిగ్రీననుసరించి, శ్రీ కోర్టువారి ద్వారా రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు పొందుటకు దాఖలు చేయబడినది. కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం పై 1 టు 8 వారలకు, అనగా జడ్జిమెంట్ డెటార్స్ 2 టు 9 వారలకు నోటీసులు పంపియున్నప్పటికిన్నీ, సదరు నోటీసులు వారికి అందియుండనందున, సి.పి.సి. ఆర్డర్.5, రూల్. 20 ప్రకారం పై కోర్టువారి ఉత్తర్వుననుసరించి ఈ ప్రకటన చేయడమైనది.

పై కేసు వాయిదా 3.7.2024వ తేదీ అయివున్నది. సదరు తేదీన పైనుదహరించిన జడ్జిమెంట్ డెటార్స్ నెం.2 టు 9 కోర్టువారి ఎదుట ఉ॥ 10.30 గం॥లకు, స్వయముగాగాని లేక న్యాయవాది ద్వారాగాని హాజరై, వారికి ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకొనగలరు. అట్లు హాజరు కానిచో, శ్రీ కోర్టువారు జడ్జిమెంట్ డెటార్స్ 2 టు 9 పరోక్షమున పై కేసును తీర్మానించెదరని తెలియపర్చడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
విజయవాడ
తేది : 1.6.2024 **జి.వి.ఆర్. చౌదరి**
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది

PUBLIC NOTICE

It is duly informed to the general public that I, **MUTYALA SURESH BABU, S/o. Veerabhadra Rao @ Rajabbai, 1109, Spinnaker CT, Irving, Texas - 75063, USA,** temporarily came down to **D.No. 19-11-5, C/o. Marnni Subbarao, Mutchumilli Road, Ramachandrapuram - 533255,** cancelled unregistered special power of attorney dated 16-07-2019 obtained by **KOTHURI SRINIVASA RAMA PRASAD,** S/o. Ganapathi Rao, D.No. 8-6-2/1, Gandhi Nagar, Kakinada, which was not acted upon till this date.
MUTYALA SURESH BABU
S/o. Veerabhadra Rao & Rajabbai,
Dt: 01-6-2024 1109, Spinnaker CT, Irving, Texas - 75063, USA.

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 500/2023
Between :
వెంపటి నాగేశ్వరరావు ...వాది
మరియు
1) మల్లాడి శివ శంకర్ & 3 అదర్స్ ... ప్రతివాదులు
To, ప్రతివాదులు :
1) మల్లాడి శివ శంకర్, S/o. వెంకట రమణ, డో.నెం. 44-17-44, గాంధీబొమ్మ దగ్గర, జాంపేట పోలీస్ క్వార్టర్స్ దగ్గర, రాజమహేంద్రవరం.
3) కట్టా వెంకట సతీష్, S/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, సర్పవరం, కాకినాడ.
4) కట్టా లావణ్య, D/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, సర్పవరం, కాకినాడ.
...1, 3 & 4 ప్రతివాదులు

పై నెంబరు ప్రాంసరీ నోటు బాకీ వసూలు దావాలో 1, 3 & 4 ప్రతివాదులు అయిన మీకు కోర్టువారు ఎన్నిసార్లు సమను జారీ చేయున్నప్పటికీ మీరు తీసుకొనియుండలేదు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 18-07-2024వ** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం. 10-30 నిం॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.
అద్దేపల్లి మురళీధర్
వాది తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
డి.31-05-2024 సెల్: 98491 70270

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 387/2023 in O.S. 500/2023
Between :
వెంపటి నాగేశ్వరరావు ...వాది / పిటీషనర్
మరియు
1) మల్లాడి శివ శంకర్ & 3 అదర్స్ ... ప్రతివాదులు / రెస్పాండెంట్లు
To, ప్రతివాదులు / రెస్పాండెంట్లు :
1) మల్లాడి శివ శంకర్, S/o. వెంకట రమణ, డో.నెం. 44-17-44, గాంధీబొమ్మ దగ్గర, జాంపేట పోలీస్ క్వార్టర్స్ దగ్గర, రాజమహేంద్రవరం.
3) కట్టా వెంకట సతీష్, S/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, సర్పవరం, కాకినాడ.
4) కట్టా లావణ్య, D/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, సర్పవరం, కాకినాడ.
...1, 3 & 4 ప్రతివాదులు / రెస్పాండెంట్లు

పై నెంబరు ప్రాంసరీ నోటు బాకీ వసూలు దావాలో 1, 3 & 4 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేయున్నప్పటికీ మీరు తీసుకొనియుండలేదు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 18-07-2024వ** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం. 10-30 నిం॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల దావా, పిటీషను మీ పరోక్షమున తీర్మానించెదరు.
అద్దేపల్లి మురళీధర్
వాది తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
డి.31-05-2024 సెల్: 98491 70270

In the Court of the Ist Addl. Senior Civil Judge, Kakinada
E.P. No. 86/2016
O.S. No. 323/2012
Between:
Koppisetty Sri Lakshmi Padma ...DHr
AND
Karri Srinivasa Rao (died) & 3 Others ...JDrs
JDr-3: Karri Devi, D/o. late Karri Srinivasa Rao, aged 35 years, Door No. 1-221, Rayudupalem, Kakinada Rural Mandal, Kakinada District.
JDr-4: Karri Chandra Mouli, S/o. late Karri Srinivasa Rao, aged 32 years, Door No. 1-221, Rayudupalem, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు అమలు గ్రంథములో 3వ మరియు 4వ JDr లు అయిన మీకు పై కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులను రిజిస్ట్ పోస్టు ద్వారను, కోర్టు ద్వారను పంపించినను సదరు నోటీసులను తీసుకొనకుండా త్రిప్పి పంపుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 18-6-2024 తేదీకి** వాయిదా వేసినారు. **సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని ఎడల పై అమలు గ్రంథ మీ పరోక్షమున తీర్మానించబడును యందులకుగాను తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
సుంకవిల్లి దొరబాబు
DHr తరపు న్యాయవాది
వెంకటనగర్, కాకినాడ
సెల్: 9848369224